ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 21.09.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత ప్రధాన మంత్రి నరేంద్రమోది ఈ రాత్రి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. అనంతరం క్వాడ్ నేతల ఆరో వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారు.

2. ఆమ్ ఆద్మీ పార్టీ నేత అతిషీ ఈరోజు ఢిల్లీ మూడో మహిళా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

3. ప్రధానమంత్రి నరేంద్ర మోది నాయకత్వంలో జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాదం నుంచి శాంతి వైపు పయనిస్తూ అపూర్వమైన మార్పును సాధిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.

4. చెన్నైలో జరుగుతున్న టెస్టు మ్యాచ్ లో మూడో రోజు ఆట ముగిసే నాటికి భారత్ పటిష్టమైన స్థితికి చేరుకుంది. బంగ్లాదేశ్ జట్టు సెకండ్ ఇన్నింగ్స్ లో భారత్ కంటే 357 పరుగులు వెనకబడి ఉంది.

**EVE. PM-US VISIT**

భారత ప్రధాన మంత్రి నరేంద్రమోది ఈ రాత్రి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తో డెలావర్ లోని విల్మింగ్టన్ లో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. రెండు దేశాల మధ్య

సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సమీక్షించి, కొత్త మార్గాలు కనుగొనేందుకు ఈ సమావేశం బాటలు పరుస్తుందని మోది ఆశాభావం వ్యక్తం చేశారు. మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా మోది క్వాడ్ నేతల ఆరో వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారు. ఈ సదస్సులో క్వాడ్ భాగస్వాములైన అమెరికా, జపాన్, భారత్, ఆస్ట్రేలియా దేశాలకు చెందిన సభ్యులు వాతావరణ మార్పులు మొదలుకొని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలపై చర్చిస్తారు. ఈ చర్చల సందర్భంగానే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోది ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి యాంటోనీ ఆల్బనీస్, జపనీస్ ప్రధాన మంత్రి ఫుమియో కిషిదాలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో శాంతి, ప్రగతి, సమృద్ధి కోసం పని చేసే భావ సారూప్యత కలిగిన నాలుగు దేశాలతో ఏర్పడ్డ క్వాడ్ అతి కీలక కూటమిగా ఎదుగుతోందని నరేంద్ర మోది అమెరికా పర్యటనకు బయల్దేరి వెళ్ళే ముందు వెల్లడించారు. క్వాడ్ సమావేశం అనంతరం మోది న్యూయార్క్ వెళ్ళి ప్రవాస భారతీయులు, అమెరికన్ కంపెనీల ఉన్నతాధికారులతో సమావేశమవుతారు. చివరి రోజున ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో జరిగే 'సమ్మిట్ ఆఫ్ ధ ఫ్యూచర్' సదస్సులో 'మెరుగైన భవిష్యత్తుకు బహుళ పరిష్కారాలు' అన్న అంశంపై ప్రసంగిస్తారు.

## ATISHI - DELHI CM

ఆమ్ ఆద్మీ పార్టీ నేత అతిషీ ఈరోజు ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ నివాస్ లో ఈ మధ్యాహ్నం జరిగిన ఓ కార్యక్రమంలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనా అతిషీ చేత, ఆమె మంత్రివర్గ సహచరుల

చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు గోపాల్ రాయ్, కైలాష్ గెహ్లాట్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్, ముకేశ్ అహ్లావాత్ కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేశారు. అతిషీ- కల్కాజీ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అతిషీ- సుష్మా స్వరాజ్, షీలా దీక్షిత్ తర్వాత ఢిల్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మూడో మహిళ.

**SHAH-POONCH RALLY**

ప్రధానమంత్రి నరేంద్ర మోది నాయకత్వంలో జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాదం నుంచి శాంతి వైపు పయనిస్తూ అపూర్వమైన మార్పును సాధిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. పూంచ్ జిల్లాలోని మెంధార్ లో జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. కాశ్మీరీ యువత చేతుల్లో ఇప్పుడు రాళ్ళకు బదులు ల్యాప్ టాప్స్ కనిపిస్తున్నాయని అమిత్ షా వ్యాఖ్యానించారు. జమ్మూ కాశ్మీర్ లో ప్రజాస్వామ్యం మూడు పలుకుబడి కలిగిన కుటుంబాల చేతిలో బందీగా మారిందని, కానీ 2014లో మోదీ అధికారంలోకి వచ్చాక పంచాయత్, బ్లాక్, జిల్లా స్థాయి ఎన్నికలు జరగడంతో కింది స్థాయి నుంచి ప్రజాస్వామ్యం బలోపేతమైందని హోం మంత్రి చెప్పారు. NDA ప్రభుత్వ కృషి వల్లే కొన్ని వేల మంది కాశ్మీరీ యువతీ యువకులు ఎన్నికల్లో పోటీ చేసి తమ ప్రజాస్వామ్యక హక్కును వినియోగించుకుంటున్నారని షా అన్నారు.

PREZ-MAOIST MEET

ఛత్తీస్ గఢ్ లోని బస్తర్ జిల్లాలో జరిగిన నక్సల్ హింసాకాండ బాధితులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్ లో పరామర్శించారు. ఎంతటి లక్ష్యం

కోసమైనా హింసా మార్గాన్ని అనుసరించడం సమర్ధనీయం కాదని రాష్ట్రపతి సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. హింస సమాజానికి చేటు చేస్తుందని ఆమె అన్నారు. ప్రభుత్వాలు అన్ని సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాయని, కనుక వామపక్ష తీవ్రవాద కూటములు హింసను విడనాడాలని రాష్ట్రపతి ముర్ము విజ్ఞప్తి చేశారు.

**RIJIJU-NEST**

**దేశ ఐక్యతను పెంపొందించేందుకు ఈశాన్య భారత పౌరుల అభ్యున్నతిని సాధించడం కీలకమని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఢిల్లీలో ఈరోజు జరిగిన ఏడో ఈశాన్య భారత విద్యార్థుల ఉత్సవం –** NESTలో ఆయన పాల్గొన్నారు. 2014 తర్వాత ఈశాన్య భారత పౌరుల స్థితిగతులపై అవగాహన పెరిగిందని, దేశంలోని ఇతర ప్రాంతాల్లో వీరిని చిన్నచూపు చూడడం గణీనయంగా తగ్గిందని అన్నారు. NEST వంటి ఉత్సవాలు ఈశాన్య భారతీయ సంస్కృతిపై అవగాహన పెంచుతాయని అభిప్రాయపడ్డారు. మణిపూర్ నిరసనల విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోది చేసిన విజ్ఞప్తిని కిరణ్ రిజిజు పునరుద్ఘాటించారు. అన్ని వర్గాల ప్రజలు ఆయుధాలను వీడి ఐక్యత, సామరస్యాలతో జీవించాలని పిలుపునిచ్చారు. .. NSD

AIR Chief:

ఎయిర్ స్టాఫ్ కొత్త ఛీఫ్ గా ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ నియుక్తులయ్యారు. ప్రస్తుతం ఎయిర్ స్టాఫ్ వైస్ ఛీఫ్ గా వ్యవహరిస్తున్న అమర్ ప్రీత్ సింగ్, ఈ నెల 30న ఎయిర్ ఛీఫ్ మార్షల్ వివేక్ రామ్ చౌదరీ

నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. నేషనల్ డిఫెన్స్ అకాడెమీ, డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజ్, నేషనల్ డిఫెన్స్ కాలేజీల్లో చదువుకున్న అమర్ సింగ్ భారత వైమానిక దళంలోని ఫైటర్ పైలట్ విభాగంలో 1984 డిసెంబర్ లో చేరారు. 40 ఏళ్ళ సర్వీసులో కమాండ్, స్టాఫ్, ఇన్స్ట్రక్షనల్, విదేశీ నియామకాల్లో సేవలు అందించారు. మాస్కోలోని MIG-29 అప్ గ్రేడ్ ప్రాజెక్టు మేనేజ్ మెంట్ బృందానికి అమర్ ప్రీత్ సింగ్ టెస్ట్ పైలట్ గా నేతృత్వం వహించారు. జాతీయ ఫ్లైట్ టెస్ట్ కేంద్రంలో ప్రాజెక్టు డైరెక్టర్ గా వ్యవహరిస్తూ తేలికపాటి యుద్ధ విమానమైన తేజస్ ను పరీక్షించారు. NSD

SITARAM YECHURY: CPIM ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభలో పార్టీల కతీతంగా పలు పార్టీల నాయకులు హాజరయి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో మాట్లాడుతూ, దేశ రాజకీయాలలో చారిత్రక సమయంలో సీతారాం ఏచూరి లేని లోటు బాధాకరమని అన్నారు. దేశంలో చాలా విషయాలలోనూ సమూలంగా , మార్పులు తెచ్చే క్రమంలో సీతారాం ఏచూరి ప్రజల్ల పక్షాన పోరాడారని పేర్కొన్నారు. జమిలి ఎన్నికల ప్రతిపాదనలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని చెబుతూ, రాష్ట్రాల హక్కులను కాపాడాల్సిన తరుణంలో సీతారాం ఏచూరి లేకపోవటం పేదలకు తీరని నష్టమని పేర్కొన్నారు. అంతకు ముందు సిపిఐ శాసన సభ్యులు సాంబశివరావు మాట్లాడుతూ, వామపక్ష ప్రేరిత పార్టీలు ఒక్క జెండా కిందకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. హైదరాబాద్ లో జరిగిన సంస్మరణ కార్యక్రమానికి BRS, కాంగ్రెసు, వామపక్షాల నాయకులు, ప్రముఖులు పలువురు ఈ కార్యక్రమానికి

హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ BRS working president Tarakarama Rao. ఏచూరి తన భావజాలానికి పూర్తిగా కట్టుబడి ఉన్నారని చెప్పారు. మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి Mohan Kanda, CPM Politburo సభ్యుడు B Ragavulu, CPI రాష్ట్ర కార్యదర్శి Tammineni Veerabadram కూడా ఈ సందర్భంగా మాట్లాడారు.

**ENVIRONMENT 100 DAY TARGET**

వన్య ప్రాణి నివాస స్థలాలపై సమగ్రాభివృద్ధికి సంబంధించి కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ నిర్దేశించుకున్న వంద రోజుల లక్ష్యాన్ని సాధించింది. వన్యప్రాణి నివాస స్థలాల అభివృద్ధి పథకం కొనసాగింపుకు రెండు వేల ఆరు వందల కోట్ల రూపాయలకు పైగా నిధులు కేటాయిస్తూ ఇటీవల కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పులులు, ఏనుగులకు సంబంధించిన కీలక ప్రాజెక్టులు, వన్యప్రాణి నివాస స్థలాల అభివృద్ధి ఈ పథకంలో భాగాలు. ఈ పథకం వల్ల 55 టైగర్ రిజర్వులు, 33 ఎలిఫెంట్ రిజర్వులు, 718 రక్షిత ప్రాంతాలు లబ్ధి పొందుతాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ పథకాన్ని కొనసాగించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం పులులు, వన్యప్రాణి సంరక్షణ విషయంలో తన అంకితభావాన్ని చాటుకుందని పేర్కొంది.

EVE. ALZHEIMER DAY (ALSO FOR PARIKRAMA)

ఈరోజు ప్రపంచ అల్జీమర్స్ దినం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా అల్జీమర్స్, డెమెన్షియాపై పలు అవగాహనా కార్యక్రమాలు జరిగాయి. అల్జీమర్స్,

డెమెన్షియా వ్యాధులపై అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఏటా సెప్టెంబర్ 21న ప్రపంచ అల్జీమర్స్ దినాన్ని పాటిస్తారు. 'డెమెన్షియాపై స్పందించాల్సిన సమయం, అల్జీమర్స్ పై స్పందించాల్సిన సమయం' అన్నది ఈ ఏడాది ఇతివృత్తం. అల్జీమర్స్ వ్యాధి సోకితే మెదడు కణాలు మెల్లగా నాశనమై చివరికి జ్ఞాపక శక్తి నశించి, అర్థం చేసుకునే శక్తి, సామాజిక నైపుణ్యాలు క్షీణిస్తాయి.

**EVE. CRICKET - STUMPS**

చెన్నైలో జరుగుతున్న టెస్టు మ్యాచ్ లో మూడో రోజు ఆట ముగిసే నాటికి భారత్ పటిష్టమైన స్థితికి చేరుకుంది. బంగ్లాదేశ్ జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 158 పరుగులు చేసింది. దీంతో బంగ్లా జట్టు  సెకండ్ ఇన్నింగ్స్ లో భారత్ కంటే 357 పరుగులు వెనకబడి ఉంది. మరో ఆరు వికెట్లు చేతిలో ఉన్నాయి. ఆట ముగిసే సమయానికి నజ్ముల్ హుస్సేన్ షాంటో  51 పరుగులతో, షకీబ్ అల్ హసన్ 5 పరుగులతో క్రీజ్ లో ఉన్నారు. ఇక భారత బౌలర్లు రవిచంద్రన్ అశ్విన్ 3 వికెట్లు, జస్ ప్రీత్ బుమ్రా ఒక వికెట్ తీశారు. అంతకుముందు భారత్ 4 వికెట్ల నష్టానికి 287 పరుగులు చేసి సెకండ్ ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. బంగ్లాదేశ్ ఎదుట 515 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. శుభ్ మన్ గిల్, రిషభ్ పంత్ సెంచరీలు చేశారు.     nsd

**ATISHI - DELHI CM**

Aam Aadmi Party leader Atishi was today sworn in as Delhi Chief Minister. Delhi Lieutenant Governor V K Saxena administered the oath of office to Atishi and her Council of

Ministers this afternoon at a ceremony at Rajniwas. AAP leader Gopal Rai, Kailash Gahlot, Saurabh Bharadwaj, Imran Hussain and Mukesh Ahlawat were also sworn-in as Cabinet Minister. Atishi is an MLA from Kalkaji Assembly seat. She has become the third woman Chief Minister of Delhi after Sushma Swaraj from the BJP and Sheila Dikshit from the Congress.

Earlier this week, Arvind Kejriwal had submitted his resignation along with his Council of Ministers to the Lieutenant-Governor.

Aam admai party

Aam Aadmi Party leader Atishi was sworn in as Delhi Chief Minister today. Delhi Lieutenant Governor V K Saxena administered the oath of office to Atishi and her Council of Ministers at a ceremony at Rajniwas. AAP leader Gopal Rai, Kailash Gahlot, Saurabh Bharadwaj, Imran Hussain and Mukesh Ahlawat were also sworn-in as Cabinet Minister. Atishi is an MLA from Kalkaji Assembly seat. She has become the third woman Chief Minister of Delhi after Sushma Swaraj of the BJP and Sheila Dikshit from the Congress. Earlier this week, Arvind Kejriwal had submitted his resignation along with his Council of Ministers to the Lieutenant-Governor.Prime Minister Narendra Modi is to hold a bilateral meeting with US President Joe Biden at Wilmington in Delaware tonight. Mr. Modi embarked on a three-day visit to the United States, packed with a series of high-level meetings and engagements. He will attend the 6th annual Quad leaders' Summit past midnight tonight. Members of the Quad group comprising the United States, Japan, India, and Australia are expected to discuss host of issues, ranging from climate change to critical emerging technologies. The Prime Minister is also scheduled to hold bilateral meetings with his Australian counterpart Anthony Albanese and Japanese counterpart Fumio Kishida. Afterwards, Prime Minister Modi will travel to New York,

where he will interact with the Indian community and meet top executives of leading US-based companies.

On the final day of his visit, Mr. Modi will address the 'Summit of the Future' at the United Nations General Assembly in New York. The theme of the Summit is 'Multilateral Solutions for a Better Tomorrow'.

The Prime Minister said, this is an opportunity for the global community to chart the road ahead for the betterment of humanity.

President Droupadi Murmu met with several victims of Maoist violence from Bastar region of Chhattisgarh at Rashtrapati Bhawan in New Delhi today. In a social media post, the President said that no objective can justify taking the path of violence, which invariably proves too costly for society. President Murmu urged the Left-wing extremists to abjure violence stating that the government will make all efforts to solve their problems.

Campaigning has intensified for the second phase of assembly elections in Jammu and Kashmir. In this phase, 26 constituencies spread over six districts will go to polls on the 25th of this month. Senior BJP leader and Union Home Minister Amit Shah said, that Jammu and Kashmir has witnessed an unprecedented transformation under Prime Minister Narendra Modi's leadership, moving from terrorism to peace. Addressing a public rally at Mendhar in Poonch district, he said the youth of J&K now hold laptops in their hands instead of stones. Mr Shah also addressed rallies in Rajouri and Jammu districts.

Congress Chief Mallikarjun Kharge who is in Jammu to campaign for Congress candidates in the ongoing assembly elections today said, his party would launch an agitation against threats to Rahul Gandhi. Akashvani Jammu Correspondent reports that Kharge asserted that the Congress would not be cowed down by the RSS-BJP's "poisonous mindset".

Junior doctors have joined emergency duty in all hospitals

and medical colleges in West Bengal. They have withdrawn their strike after 42 days after the gruesome rape and murder of a PGT doctor at R G Kar Medical College and Hospital in Kolkata on 9th August. The state government had circulated a 10 point directives for the safety and security of all the medical colleges and hospitals in the state. Junior doctors have not joined the OPD services and they conveyed that their fight for justice will continue in the Court. The India Meteorological Department, IMD has forecast isolated heavy rainfall over several parts of the country during the next few days. Heavy rain is expected in Odisha from tomorrow till Tuesday and in Nagaland, Manipur, Mizoram, and Tripura till Thursday.

In Chennai Cricket Test, India are firmly in control of the first Test against Bangladesh, with the visitors trailing by 357 runs with six wickets in hand in their second innings at the end of Day 3. At stumps, the visitors were 158 runs for the loss of 4 wickets. Najmul Hossain Shanto at 51 runs and Shakib Al Hassan on 5, were at the crease at close of play.

**eVE. SL-PREZ ELECTION**

In Sri Lanka, polling for Presidential elections concluded with a reported turnout of between 75 and 80 percent. The voting remained largely peaceful with stray incidents of election violations. Counting of votes began this evening with postal ballots being counted first. The election commission has said that results for the postal votes will be announced later tonight while the final result will be announced tomorrow.

Sri Lankan Presidential Elections follow a preferential voting in which a voter can mark upto three choices. A candidate needs to poll over 50 percent of valid votes to be declared winner, else the second preference votes have to be counted. A close contest has been anticipated between the front runners even as there are

38 candidates in fray.

In the three cornered fight, Ranil Wickremasinghe, Anura Kumara Dissanayake and Sajith Premadasa have campaigned primarily on the issue of economic stability while the issue of corruption has also figured during the campaign.

<><><><>

**DR. AHMED MUYEEN FAROOQI/ COLOMBO/ MAIL/ 1747**

**KGS EP-I**

**21.09.2024**

**ENVIRONMENT 100 DAY TARGET**

The Ministry of Environment, Forest and Climate Change has achieved the 100 days target on Integrated Development of Wildlife Habitats. Recently the Union Cabinet had approved the continuation of the Wildlife Habitat Development Scheme with an outlay of over two thousand six hundred crore rupees. The scheme includes the critical Project Tiger sub component along with Project Elephant and Development of Wildlife Habitat. The Ministry said, the scheme has a livelihood generation of more than 50 lakh man days through direct engagement.

A total of 55 tiger reserves, 33 elephant reserves and 718 protected areas and their zones will benefit from the scheme. It said, the continuation of the Centrally Sponsored Scheme of Integrated Development of Wildlife Habitats reiterates the commitment of the Government towards tiger and wildlife conservation ensuring that economy and ecology grow together.

**<><><>PRIYA/DIPENDRA/1608HRS**